విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 03, డిసెంబర్ 2022

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: అభివృద్ధి పనులు మండలంలో వేగంగా జరుగుతున్నాయని అందరి సహకారంతో మండ లాన్ని ఆదర్శం గా తీర్చిదిద్దుతున్నా మని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులుతమ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు, సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.గత మండల సమావేశంలో ప్రస్తావించిన సమస్యలను అధికారులు పరిష్కరించలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నియోజవర్గానికి కోట్లాది రూపాయలు నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారని జడ్పీచైర్మన్ తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధిలో పరుగు పెట్టిస్తున్నా మని, సమస్య లేని మండలం గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.అసైన్మెంట్ ల్యాండ్ ఇప్పిస్తామని దళారులు ప్రజలను మభ్య పెట్టే అవకాశం ఉందని, ఎవరు నమ్మవద్దని సాగులో ఉంటే వాటికి పట్టాలు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు.మండల ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, సర్పంచులు లాయర్ మహేశ్వర్ రెడ్డి,ఈశ్వరయ్య, గురువిరెడ్డి,కంబగిరి స్వామి,లక్ష్మీనారాయణ,రాజారెడ్డి,మోహనలక్ష్మి, శివరామిరెడ్డి,ఎంపీటీసీ లు రామకృష్ణారెడ్డి, అధికారులు తాసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్, ఎంపీడీవో సుబ్బరాజు అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి 'ఇదేం ఖర్మ'

విశాలాంధ్ర - డోన్ రూరల్: రాష్ట్రం అభివృద్ధి జరగకుండా ఇదేం ఖర్మ రాష్ట్రానికి అని టీడీపీ నాయకులు సుబ్బా రెడ్డి అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి పిలుపుమేరకు డోన్ నందు నియోజకవర్గ ఇన్చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తారకరామా నగర్ నుండి అబ్బిరెడ్డి పల్లె చెరువు వరకు పలు రోడ్లను గుంతలను పరిశీలిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ హంద్రీనీవా జలాలను చెరువులకు తరలించకుండా కల్లబొల్లి మాటలతో కాలయాపన చేయడం అధికార పార్టీకి తగదని అన్నారు. నిత్యం ఎంతోమంది ప్రజలు ప్రయాణించే రహదారులపై శ్రద్ధ చూపించకుండా వాటిని బాగు చేయకుండ రాష్ట్రానికి ఇదేం కర్మ అంటూ ప్రశ్నించారు.పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో వైసీపీని ప్రజలు ఘోరంగా ఓడించి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. డోన్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి సంబంధించిన నేషనల్ హైవే కు కూడా తన శిలాఫలకాన్ని వేసుకోవడంతో ఇదే కర్మ అంటూ ప్రశ్నించారు. అబివృద్ధి లేకుండా ఎక్కడ వేసిన గొంగళిఅక్కడే అన్న విధంగా ఏ మాత్రం అభివృద్ధి జరగకపోవడంతో రాష్ట్రానికి పట్టిన కర్మ అన్నారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు నాగేశ్వర యాదవ్, మురళీకృష్ణ గౌడ్, సీఎం శ్రీనివాసులు, గోవిందు, ప్రజా వైద్యశాల మల్లికార్జున, శ్రీనివాసు భట్టు, గోవిందరెడ్డి, టిడిపి యువ నాయకులు గౌతమ్, భారత్ తది తరులు పాల్గొన్నారు.

సీపీఐ పిలుపుతో ఉలిక్కిపడ్డ ప్రభుత్వం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం ఎస్సార్బీసీ, వైఎస్ఆర్ నగర్, అయ్యలూరులో గత ప్రభుత్వం నిర్మించిన పదివేల టిడ్కో గృహాలను డిడి రూపంలో డిపాజిట్ కట్టిన లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ పిలుపునిస్తే అప్పటికప్పుడు ఉలిక్కిపడి అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా గృహాలలో పనులు చేపించడం, త్వరలో ఇస్తామని ప్రజలకు మభ్యపెట్టడం విడ్డూరంగా ఉందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు విమర్శించారు. వారు మాట్లాడుతూ టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నంద్యాల పట్టణంలో పదివేల గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని ప్రచారం చేసేందుకు పోలీస్ అధికారులకు అర్జీ ద్వారా అనుమతిని కోరితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉందని, అనుమతి ఇవ్వమని చెప్పడం, మరోవైపు వార్డు వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మీరు గృహాలు ఇవ్వాలని డిమాండ్ చేసినా,ఆందోళన నిర్వహించే వారికి మద్దతు తెలిపినా మీసంక్షేమ పథకాలను రద్దు చేస్తామని బెదిరించడం దుర్మార్గమని ,ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనన్నారు.నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి పట్టణంలో టిడ్కో గృహాలు 10 వేలుండగా, 1023 మాత్రమే లబ్ధిదారులకు ఇస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. కావున డిసెంబర్ 5న మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే ఆందోళనలో కదలి వచ్చి విజయవంతం చేయవలసినదిగా పిలుపునిచ్చారు.

స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : విద్యార్థులను మానసికంగా వేధిస్తున్న గుడ్ షేపర్డ్ స్కూల్ యాజమాన్యం గుర్తింపు రద్దుచేసి, స్కూలును సీజ్ చేసేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రఫీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామిలు హెచ్చరించారు. విద్యార్థులను మానసికంగా వేధిస్తూ, ధనర్జనే ధ్యేయంగా నడుస్తున్న గుడ్ షేపర్డ్ స్కూల్ గుర్తింపు రద్దుచేసి, స్కూల్ ను సీజ్ చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు.ఏఐఎస్ఎఫ్ నంద్యాల పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్,ఉపాధ్యక్షుడు లోకేష్,ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేంద్ర, చరణ్, పిడిఎస్యు నాయకులు రమణ,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 4వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఒకేసారి మూడు ప్రైవేట్ బ్యాంకులతో ఇంపాక్ట్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ఐసిఐసిఐ, డిబిఎస్, హెచ్డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ బ్యాంకు వారు ఆన్ రోల్ కొరకు అసిస్టెంట్ ఆఫీసర్ ఇన్ సేల్స్, రిలేషన్షిప్ మేనేజర్ మరియు వివిధ రకాలైనటువంటి పొజిషన్లకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనడానికి 30 సంవత్సరాల లోపు వయసు, డిగ్రీ లేదా ఇంజనీరింగ్ చదువుతున్న మరియు ఫాస్ అయిన విద్యార్థులు అర్హులన్నారు. ఎంపికైన వారికి ఆదర్శనీయమైన శాలరీతోపాటు బెనిఫిట్స్ ఉన్నాయన్నారు. కావున అర్హులైన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నార ఇతర వివరాల కొరకు 9676758937, 8688755219, 9542704025 నెంబర్లను సంప్రదించాలన్నారు.

కారు బైక్ ఢీ - వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణం గుండా సాగే 40వ జాతీయ రహదారిపై స్థానిక కూలూరు రస్తా లో ద్విచక్ర వాహనం,కారు ఢీ కొన్న ఘటనలో పాత్రికేయుడు తీవ్రంగా గాయపడ్డాడు.స్థానిక తెలిపిన వివరాల మేరకు పట్టణానికి చెందిన పాత్రికేయుడు చెన్న కేశవ స్థానిక కూలూరు రస్తా లో ద్విచక్ర వాహనంతో దాటుతుండగా హైదరాబాదు నుండి ప్రొద్దుటూరు కు వెలుతున్న ఏపీ 04 ఏక్యూ 2234 నెంబర్ గల స్విఫ్ట్ కారు ఢీ కొంది.దీంతో ద్విచక్ర వాహనంపై వెలుతున్న పాత్రికేయుడు తీవ్రంగా గాయపడ్డాడు.వెంటనే కారులోని వ్యక్తులు స్థానిక కేరళ వైద్యశాల కు తరలించారు.అక్కడి నుంచి మెరుగైన చికిత్సకై ప్రొద్దుటూరు కు తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

విఆర్ఓ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు:నందికొట్కూరు మండల రెవెన్యూ కార్యాలయం లో అనేక సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులను బదిలీ చేసిన కలెక్టర్ ఆదేశాలను పట్టించు కోని వీఆర్వో మౌలి భాష పై చట్టపరమైన చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్‌బాబు,బిఎస్పీ ఇంచార్జ్ స్వాములులు కోరారు.శుక్రవారం ఆత్మకూ రు ఆర్డీవో కార్యాల యంలో ఆర్డీవో దాసుకు వినతి పత్రం అందించారు.

క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ

విశాలాంధ్ర-నందికొట్కూరు : పట్టణంలోని నవనంది స్కూల్ నందు రాష్ట్రస్థాయి పోటీలకు వెళుతున్నటువంటి క్రీడాకారులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి టీ షర్ట్స్ లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జూడో జూనియర్ టీం కాకినాడ జే ఎన్ టి యు ఇండోర్ స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకుక్రీడాకారులు పాల్గొనడం చాలా సంతోష దాక విషయం అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడాలలో బాగా రానించి మీ స్కూల్ కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జూడో అసోసియేషన్ సీఈవో బద్దుల శ్రీధర్,సెక్రెటరీశ్రీకాంత్,బీసీ నాయకులు కాళ్లూరి శివప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు అవసరమయ్యే రూ 10 వేల విలువ చేసే క్రీడా సామాగ్రిని అదే పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయులు రవీంద్రా రెడ్డి రూ 10 వేలు విలువ చేసే క్రీడా సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్యకు శుక్రవారం అందజేశారు. క్రీడాసామాగ్రిని అందజేసిన ఉపాధ్యాయున్ని ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో వ్యాయామ సంచాలకులు దాదాపీర్,పీఈటి భారతిలు ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, శాస్త్రి, శ్రీనివాసులు, మాబు బాష, షాకీర్,బురానుద్దీన్‌బాబా,భాస్కర్ రెడ్డి,హరిహరనాథ్ రెడ్డి, బాబు,మోహన రాజు,సూర్యబాబు ఉపాధ్యాయ,ఉపాధ్యేయేతర సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెంబర్ 52 ని వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర-డోన్ : గిరిజనుల కు అన్యాయం చేసే జీవో నెంబర్ 52 ని వెంటనే రద్దు చేయాలని అసంఘం నాయకులు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎరుకులకు పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మేడసరి గోపాలు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మోట రాముడులు మాట్లాడుతూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో బోయ వాల్మీకి,ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు జీవో నెంబర్ 52ను ఏకసభ్య కమిషన్ వెంటనే రద్దు చేయాలన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా నేటికీ గిరిజనులు అభివృద్ధికి నోచుకోక కేవలం 2.0 మాత్రమే అభివృద్ధిలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ టౌన్ వైహెచ్పీఎస్ సెక్రటరీ సి రామయ్య, చౌటరవి, కంప నాగరాజు ,సేవా నాయక్ , వెంకటేశు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు : ఇటీవల రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి ప్రభుత్వానీ డిమాండ్ చేశారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని కొణిదెల రోడ్డులో నిర్మిస్తున్న జగనన్న కాలనీనీ లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలలో చేపట్టిన గృహ నిర్మాణాల్లోకనీస మౌలిక వసతులు లేక లబ్ధిదారులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరుతో జరుగుతున్న ఇళ్ల నిర్మాణలబ్ధి దారులకు కనీస వసతులు కరువై ఇంటి నిర్మాణాలు పెనుబారంగా మారాయి అన్నారు. లబ్ధి దారులకు పట్టాలు కేటాయించి ఇళ్ళ నిర్మాణానికి సంభదించిన రోడ్లు డ్రానేజ్, విద్యుత్

దీపాలు, మంచి నీటి వసతి కల్పించడం లోసైతం ప్రభుత్వం ఘోరంగా విఫలం కావడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కొరకు కేటాయించిన రూ 1,80,000 పునాదులు, బేస్మెంట్,వరకే సరిపోతుందని లబ్ధిదారులకు భారం తగ్గాలంటే ప్రభుత్వం వెంటనే ప్రతి లబ్ధిదారులకు 7,000 00 లక్షలు పట్టణ ప్రాంతంలో ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి శేషన్న ఏఐటీయుసి పట్టణ నాయకులు ఎన్ రాముడు,బోయ జగదీష్ ,బి ప్రతాప్, ముతుజావలి,లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రచారం తప్ప ఆచారణ శూన్యం

విశాలాంధ్ర-మహానంది : నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు', పథకంలో భాగమే వైఎస్సార్-జగనన్న కాలనీలు. ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ వైఎస్సార్ జగనన్న కాలనీలలో ప్రచార ఆర్భాటమే తప్ప ఆచరణ శూన్యమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ అన్నారు. జగనన్న కాలనీ లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాల వారికి ఐదు లక్షలు,పట్టణ ప్రాంతాలకు ఏడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిసెంబర్5వ అన్ని మండల కార్యాలయం ఎదుట జరుగు ఆందోళన కార్యక్రమం చేయాలనీ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. జిల్లా సమితి సభ్యులు ఆర్ సామేలు మండల కార్యదర్శి, వీరప్ప, మండల సహాయ కార్యదర్శి మహేశ్వరమ్మ, మండల సమితి సభ్యులు. గురుమూర్తి,మిద్దె రామేశ్వరయ్య పాల్గొన్నారు

నాపరాయి మైనింగ్ సమస్యలపై నిరసన దీక్ష

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: నాపరాయి మైనింగ్ కార్మికులు,యజమానుల సమస్యలపై త్వరలో నిరసన దీక్ష చేపడుతున్నట్లు బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ మండలంలోని బంధార్ల పల్లి క్రాస్ రోడ్ రాయల్టీ చెక్పోస్ట్ ఎదురుగా మైనింగ్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ టిడిపి ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరసన దీక్షను చేపడతామని తెలిపారు.నాపరాతి పరిశ్రమ మూతపడేలా ప్రభుత్వంఅమలు చేస్తున్న జీవోలు, రాయల్టీ పెంపు,రెడెంట్ డిపాజిట్ల పెంపు తదితర వాటితో యజమానులు,కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కొన్న ఊపిరితో ఉన్న నాపరాల పరిశ్రమను రక్షించుకునేందుకు,ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా దీక్షను చేపడుతున్నామని తెలిపారు.త్వరలోనే దీక్ష తేదీని ప్రకటిస్తామనితెలిపారు.సమావేశంలో మండల కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి,నాయకులు విఆర్ లక్ష్మిరెడ్డి, శివరామిరెడ్డి,కృష్ణ రంగారెడ్డి,నంద్యాల రామేశ్వర్ రెడ్డి,జయలక్ష్మి రెడ్డి, కేశవ,నంద్యాల ప్రసాద్, రాము, ప్రకాశ్ రెడ్డి,హుస్సేన్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి టిడిపి కృషి

విశాలాంధ్ర-నంద్యాల :మైనార్టీల అభ్యున్నతికి పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీయేనని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణం కోటవీధికి చెందిన షేక్ ఆయుబ్ నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ నాగార్జున, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు మహబూబ్ (గుల్లి), అక్బర్, రఫీఉల్లా పాల్గొనడం జరిగింది. భూమా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ముస్లిం మైనారిటీలకు వలు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, దుల్హన్ స్కీం, దుకాన్ మకాన్, మైనార్టీలకు సబ్సిడీతో రుణాలు తదితర సంక్షేమ పథకాలు అందించిన ఘనత టిడిపిదేనని, మైనారిటీలంతా ఏకమై తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.

రోడ్డు ప్రమాద బాదితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-మిడుతూరు : మండల పరిధిలోని అలగనూరు గ్రామానికి చెందిన ఒకే కుటుంబం వారు ముగ్గురు నవంబర్ 30వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కోడుమూరు నుండి గ్రామానికి తిరిగి వస్తూ ఉండగా కారు టైరు పంచర్ కావడంతో వేగంగా వెళుతున్న కారు కల్వర్టును ఢీకొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మృత్యువాత పడిన సంగతి తెలిసిందే వీరిలో గ్రామానికి చెందిన మంగలి ఎల్లరాజు, కుమారుడు నారాయణ మరియు ఎల్లరాజు మామ వెంకటస్వామిలు ముగ్గరు మృతి చెందగా డ్రైవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.మరణ వార్తను తెలుసుకున్న రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మరియు రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నిన్న గ్రామానికి చేరుకొనగా మృతుల కుటుంబ సభ్యులు బైరెడ్డిని చూసి మృతుని భార్య మంగలి లక్ష్మీదేవి,కూతురు ఎల్లగౌరీల ఆర్తనాదాలు మిన్నంటాయి.కుటుంబ యజమాని ఒక్కగానొక్క కుమారుడు చనిపోవడంతో మమ్మల్ని ఎవరు చూస్తారు అంటూ వారి రోదనలను చూసిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చలించిపోయారు.కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి ధైర్యాన్ని ఇచ్చారు.వెంటనే మృతుని భార్య మంగలి లక్ష్మీదేవికి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి 10 వేల నగదును అందజేశారు. గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి కృష్ణవేణమ్మ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి,సొసైటీ చైర్మన్ నాగ తులసి రెడ్డి,వైస్ ఎంపీపీ నబి రసూల్,మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి,ఎంపీటీసీ హరి సర్వోత్తమ రెడ్డి,మల్లు శివ నాగిరెడ్డి, అలగనూరు వైసిపి నాయకులు పెద్దిరెడ్డి చిన్న రామచంద్రారెడ్డి,సుంకేసుల రాముడు,రాంభూపాల్ రెడ్డి, చింతలపల్లి మల్లేశ్వర రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఎన్. అనురాధ నాయకులు పాల్గొన్నారు.

350 కిలోమీటర్లు వెళ్లి పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామానికి చెందిన వార్డు వాలంటరీ ఏ రామాంజనేయులు 350 కిలోమీటర్లు బైకు మరియు ట్రైన్ ప్రయాణం చేసి తన పరిధిలోని పెన్షన్ దారుడికి జగనన్న పెన్షన్ పంపిణీ చేశారు. వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వం గ వెంకటరెడ్డి గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలోని ఎన్నారై హాస్పిటల్ లో పక్షవాతానికి చికిత్స పొందుతూ పడవ లేని స్థితిలో ఉండగా వాలంటరీ రామాంజనేయులు స్వయంగా వెళ్లి పెన్షన్ డబ్బులు పంపిణీ చేసినట్లు సచివాలయ అడ్మినిస్ట్రేటివ్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎంతో దూరాన్ని లెక్కచేయకుండా వెళ్లి తన బాధ్యతను నిర్వర్తించిన విషయం తెలుసుకున్న వీరారెడ్డిపల్లి గ్రామ ప్రజలు అధికారులు ప్రముఖులు వాలంటరీ సేవలను కొనియాడుతూ అభినందించడం విశేషం.

గ్రామాభివృద్ధే లక్ష్యాం

విశాలాంధ్ర-నంద్యాల :సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రామాణికంగా తీసుకొని ప్రతి గ్రామ పంచాయతీలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సంపూర్ణ శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాస్టర్ ట్రైనర్ లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023-24వ సంవత్సరానికి తయారు చేయడానికి రెండు రోజుల టీఓటీ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్,ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రతి మండలం నుండి ఎంపీడీవో,ఈవోఆర్డీ, పంచాయతీ సెక్రటరీ,డేటా ఎంట్రీ ఆపరేటర్ నలుగురు టీఓటీ (మాస్టర్ ట్రైనర్)లు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసరలైనా నీటి సరఫరా,పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఆరోగ్యం, విద్య, కీలకమైన సేవలను దృష్టిలో ఉంచు కొని 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించే దిశలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని మాస్టర్ ట్రైనర్లకు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి,డ్వామా పిడి రామచంద్రారెడ్డి,పంచాయతీ రాజ్ ఎస్ఈ రామ్మో హన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతిఅనురాధ,శ్రీనివాసులు,సంబంధిత అంశాలపై అవగాహన కల్పించారు.

పురుగు మందులను రాయితి పై ఇవ్వాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: మండలం లోని స్థానిక అర్బన్ రైతు భరోసా కేంద్రం నందు గ్రామ స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంను అర్బన్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బైరాపురం షేక్ హాజీ మహబూబ్ భాష అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఆంజనేయ హాజరయ్యారు. అర్బన్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ ఆర్ బీకే ల ద్వారా పురుగు మందులను అందుబాటులో ఉంచి, రైతులకు రాయితి పై అందిచాలన్నారు. ఖరీఫ్ లో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు దిగుబడి కొంతవరకు తగ్గిందని, పంట కోత ప్రయోగాలు జరిపి, పంట బీమా రైతులకు అందేలా చూడాలని తెలిపారు. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం యొక్క ప్రధాన కాల్వలకు పిల్ల కాలవలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏఈవో లతమ్మ,ఎంపీఈఓ రవి గౌడ్, సావిత్రి బాయ్, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలను పేదలకు అందజేయాలి

విశాలాంధ్ర - పాములపాడు : గతంలో నిరుపేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల పట్టాలను లబ్ధిదారులకు అందించాలని సీపీఐ ఆత్మకూర్ డివిజన్ నాయకులు శ్రీనివాసులు లబ్ధిదారులతో కలిసి బానకచర్ల లో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్‌కు వినతి పత్రానందించారు.ఆయన మాట్లాడుతూ గుండాలన్నట్టు,కొత్త,పాత బానకచర్ల గ్రామంలో 120 కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 3సెంట్లు ఇంటి స్థలాలు ఇవాలని కోరారు. సర్వేనెంబర్ 465/డి లో 4.96 సెంట్లు ప్రభుత్వ భూమిని గతంలో గ్రామంలో ఇంటి లేని నిరుపేదలకు 120 మందికి ఒక్కొక్కరికి మూడు సెంట్ల ప్రకారం పట్టాలిచ్చారని కానీ ఆభూమిని నిరుపేదలకు దక్కకుండా హైదరాబాద్ లో ఉన్న సత్యవతి భర్త హత్యశ్వరరావు వారి పలుకుబడి డబ్బు ఉపయోగించి వారి పేరు మీద పాసుబుక్ తయారు చేసుకున్నారన్నారు.పేదలు ఎన్నోసార్లు తహశీల్దార్ కు కలెక్టర్లకు విన్నవించినా ఫలితం లేదని ఎప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి అక్రమంగా ఇంటి పట్టా స్థలాలను ఆక్రమించిన వారి పెల్లి మీద ఉన్న పాసుబుక్కును రద్దుచేసి గతంలో ఇచ్చిన లబ్ధిదారులకు ఇంటి స్థలాలను అప్పజెప్పాలని ఆయన తెలిపారు. సీపీఐ మండల కార్యదర్శి ప్రతాప్,గ్రామ కార్యదర్శి చిలుక యోసేపు, పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

విశాలాంధ్ర-వెలుగోదు : ఆత్మకూరు రోడ్డులో వికలాంగుల సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు గాయపడ్డారు. స్థానిక ద్వారకా నగర్ కు చెందిన గౌండా సాదిక్(25) అనే యువకుడు కాలేజి వైపు నుంచి మోటార్ సైకిల్ పై వస్తూ ఆగి ఉన్న ట్రాక్టర్ కు ఢీ కొట్టారు. తలకు, ముక్కుకు గాయాలయ్యాయి. స్థానిక ప్రాథమిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం నంద్యాల కు తరలించారు.

పర్యావరణం పై జానపద గేయాలు

విశాలాంధ్ర-బనగానపల్లె: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జానపద గేయాలు పర్యావరణ,చదువు అనే అంశం మీద జానపద కళాకారుని సునంద తన మధురమైన కంఠం చేత జానపద గేయాలు,పర్యావరణం,చదువు అనే అంశాల మీద పాటలు పాడి విద్యార్థులను అల్లరింప చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవి అధ్యక్షత వహించారు.తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మన పల్లెల్లో ఉన్న జానపదాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని తెలియజేశారు. ఐక్యూఎ సి కోఆర్డినేటర్, డాక్టర్ బడే సాహెబ్, డాక్టర్ రామకృష్ణ, ఉమామహేశ్వర్ రెడ్డి, నరేంద్ర నాథ్ రెడ్డి,నాగ తిమ్మయ్య, రవికుమార్, మహేశ్వర్ రెడ్డి, సయ్యద్, మౌలాలి, మణికంఠ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రూరల్ స్టేషన్ పరిధిలోని చిన్న కందుకూరు గ్రామ మెట్ట వద్ద వాహనాలు తనిఖీ చేస్తూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని దీనివల్ల మనకు జరిగే ప్రమాదాలను అరికట్ట వచ్చిన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,డ్రైవింగ్ పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

వైద్య సర్వే లు సకాలంలో పూర్తి చేయండి

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ శుక్రవారం అకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలోని ప్రతి వైద్య ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రభుత్వ అరోగ్య రక్షణ సర్వే కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసున్న వైద్య ఆరోగ్య శాఖ పథకాల అమలు, మహిళకు అందుతున్న వైద్య సేవలు, మరియు ఫార్మసీ, ల్యాబ్ లను పరిశీలించారు. లెప్రసీ సర్వే మరియు మీజిల్స్ మంప్స్ రుబెల్లా కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ దివ్య, సి హెచ్ ఓ,మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలోని చిన్న గుమ్మదాపురం ముసలమడుగు గ్రామాల మధ్య రెండు బైకులు ఢీకొని ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళ్తే ముసలమడుగు గ్రామానికి చెందిన హుస్సేన్ భాష ఆత్మకూరు నుంచి సొంత గ్రామమైన ముసలమడుగు గ్రామానికి వస్తున్నాడు. అలాగే పెసర వాయి గ్రామానికి చెందిన ఉపేంద్ర అనే వ్యక్తి నాగర్ కర్నూల్ లో ఉంటూ తన సొంత గ్రామమైన పెసరవాయికి పోతున్న తరుణంలో చిన్న గుమ్మదాపురం ముసలమడుగు గ్రామాల మధ్య బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పెసరవాయి గ్రామానికి చెందిన ఉపేంద్ర అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం గమనించిన పలువురు వెంటనే 108 కు సమాచారం అందించి గాయాల పాలైన ఇద్దరిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరిలో ఉపేంద్ర అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది.

ముష్టపల్లె అంటే అభివృద్ధికి చిరునామా

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: ముష్టపల్లె గ్రామాని ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళుతున్నారని సర్పంచ్ గుణావతి దేవి బాయ్, వైసీపీ నాయకులు రామ నాయక్ లు పేర్కొన్నారు. ఆ

ఊరు ఆత్మకూరు పట్టణానికి 10 కి మీ పరిధి లోనే ఉంది. అయినా 2015 వరకూ అభివృద్ధికి ఎన్నో ఆమడల దూరం లో ఉండేది. ఎమ్మెల్సీ గానూ, ఎమ్మెల్యే గానూ ముష్టపల్లె నుంచి,ఆత్మకూరు వరకు 10.కి మీ..బీటీ రోడ్డు, ముస్తపల్లె నుంచి బావనంతాపురం వరకు బీటీ రోడ్డు, బి.సి, ఎస్.సి, ఎస్.టీ కాలనీ లకు 30 లక్షలు తో సీసీ రోడ్డు, పొలం రాస్తాలకు గ్రావెల్ రోడ్లు, ఊట చెరువు కు 3 లక్షలు సొంత నిధులతో పైప్ లైన్ జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచి నీటి కొల్లాయి, రూ.80 లక్షలు తో ముష్టపల్లె గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైస్సార్ క్లినిక్ రు.30 లక్షలు తో డ్రైనేజీ కాల్వ నిర్మాణం రు.15 లక్షలు తో 55 నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు, నాడు నేడు కింద రు 20 లక్షలతో ముష్టపల్లె ఎంపీపీ స్కూల్ ఆధునీకరణ సిద్దాపురం పెండింగ్ పనులు పూర్తి చేయించడం వల్ల 3 కార్లకు సాగునీరు అందుతోంది. ఊట చెరువు కళ కళ లాడుతోంది. మొత్తానికి ఆ ఊర్లో వ్యవసాయం ఇప్పుడు పండుగే అయింది. ఇలా చెప్పుకుంటూ పోతే అడుగడుగునా శిల్పన్న అభివృద్ధి సంతకం కనిపిస్తుంది. అందుకే నేమో.. గడప గడప కూ మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా శిల్పన్న తిరుగుతుంటే తమ ఆత్మ బంధువు వచ్చినట్టు గా గ్రామస్తులు రాజకీయాలకు అతీతంగా ఆనంద డోలికల్లో మునిగి తేలుతూ స్వాగతించారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 03, డిసెంబర్ 2022

సీపీఐ పోరాట ఫలితమే టిడ్కో గృహాలు లబ్ధిదారులకు పంపిణీ

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులు పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తున్న విధానంపై సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కే.రామకృష్ణ నాయకత్వంలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే ఎమ్మిగనూరు పట్టణంలో టిడ్కో గృహాలు పంపిణీ చేయడం జరుగుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపనగౌడ్, సీపీఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు దశలవారీగా లబ్ధిదారులకు పంపిణీ చేసినందుకు నియోజవర్గ ఎమ్మెల్యే , మున్సిపల్ అధికారులకు ప్రత్యేకంగా సీపీఐగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. అదేవిధంగా జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇండ్లకు తక్షణమే ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని దశలవారీగా సీపీఐ పోరాటాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఇసుక దందాతో కోట్లు దోచేస్తున్న వైసీపీ నేతలు

విశాలాంధ్ర- పెద్దకడబూరు : వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా కొనసాగుతోందని టీడీపీ జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కేంద్ర మాజీ మంత్రి కోట్లజయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తారాపురం గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ తిక్కారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గిడ్డ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర నది నుంచి రోజుకు వందలాది లారీలలో ఇసుకను తరలిస్తూ వైసీపీ నేతలు కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని విమర్శించారు. సామాన్య ప్రజలు తమ ఇంటి నిర్మాణాలకు ఇసుక దొరక్క ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, నాయకులు ఏసేపు, ఆంజనేయ, దశరథరాముడు, నరసన్న, బీంసేన్ రావ్ ఖౌశిక్, పెద్దయ్య, సత్యగౌడ్, రంగన్న, మల్లకల్, మహాదేవ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ బాబు రాష్ట్రానికి

విశాలాంధ్ర-మద్దికేర రూరల్ : మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని పెరవలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మన పత్తికొండ ఇంచార్జ్ కె ఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మాజీ జెడ్పిటిసి పురుషోత్తం చౌదరి చేతుల మీదుగా ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమం గోడపత్రిక విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట రామ మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మెడికల్ స్టోర్ తిమ్మప్ప మెడికల్ స్టోర్ రాము మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు రాము యాదవ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు విటోబు మద్దికేర మండల టౌన్ అధ్యక్షులు గద్దం రామాంజనేయులు పెరవలి అధ్యక్షులు బుగ్గ భాస్కర్ ఐ టిడిపి అధ్యక్షులు భాష పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఇంచార్జి ఏఈ గా మల్లికార్జున

విశాలాంధ్ర-ఆస్పరి : మండల విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ గా మల్లికార్జున శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ బాబా ఆజాద్ బదిలీలపై వెళ్లడంతో వారి స్థానంలో ఆదోని డీ3 సెక్షన్ ఇంజనీర్ గా పనిచేస్తున్న మల్లికార్జున ఆస్పరి విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు లైన్ మెన్ లు, విద్యుత్ సిబ్బంది మల్లికార్జున కు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఏఈ విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులకు వ్యవసాయపరంగా అన్నివేళలా విద్యుత్ సరఫరా చేస్తామని దీనికి రైతులందరూ సహకరించాలని, ప్రజలు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు విన్నవించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మేటివ్ టు పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - హొళగుంద : జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం ఫార్మేటివ్ టు పరీక్షలు ప్రారంభమయ్యాయి. 9 ,10 వ తరగతి విద్యార్థులకు ఉదయం పరీక్షలు ఉండగా 6 ,7 ,8 విద్యార్థులకు మధ్యాహ్నం నుంచి ఫార్మేట్ టు పరీక్షలు జరిగాయి.హై స్కూల్లో 1800 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో 1700 మంది మంది విద్యార్థులు ఫార్మేటివ్ 2 పరీక్షల్లో పాల్గొన్నట్లు హెడ్మాస్టర్ మల్లికార్జున గౌడ్ తెలిపారు.

బిజిడిఎస్ జాతీయ కార్యదర్శి చంద్రశేఖర్‌కు సన్మానం

విశాలాంధ్ర-కోసిగి : బిజిడిఎస్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన డి.చంద్రశేఖర్ కు స్థానిక స్త్రీ శక్తి భవనంలో శుక్రవారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు వి.షబ్బీర్ అధ్యక్షతన వహించారు.ఈసందర్భంగా ఏపీయుడబ్యూజే జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్, మండల అధ్యక్షులు వి.షబ్బీర్ , గౌరవ అధ్యక్షులు గద్దం ఈరన్న , సీనియర్ విలేకరి శ్రీరాములు లు మాట్లాడుతూ,అల్ ఇండియా జనరల్ సెక్రటరీగా మారుమూల రాయలసీమ పశ్చిమ ప్రాంతమైన కోసిగి గ్రామవాసి చంద్రశేఖర్ ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు.స్థానిక తపాల కార్యక్రమంలో పనిచేస్తున్నందుకు మనందరికీ గర్వకారణమని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.అనంతరం సన్మాన గ్రహీత చంద్రశేఖర్ మాట్లాడుతూ,160 సంవత్సరాల చరిత్రగల పోస్టల్ వ్యవస్థ అని,అందులో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఈడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండుతో ముందుకు పోవడం జరుగుతుందని,అందుకు అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమం లో కోసిగి ఏపీయూడబ్ల్యూజే నాయకులు కోశాధికారి నాగరాజు, రాజేష్ ,మధు, రఘు, ప్రవీణ్ , బాబు, లక్ష్మన్న , నాగరాజు , ఈరన్న , సతీష్ , రంగస్వామి , యూసుఫ్ , రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ఎక్కువ అభివృద్ధి తక్కువ

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి చాలా తక్కువ అని ప్రచారం మాత్రం ఎక్కువ చేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు చన్న బసప్ప, వెంకటపతి రాజు అన్నారు. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని ఎరిగేరి, తోవి, బదిన హాల్, కుంటున్న హాల్, రౌడూరు గ్రామాలలో పార్టీ ఆదేశాల మేరకు"ఇదేం కర్మ" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిందన్నారు. అధ్వాన్నమైన రోడ్లు, సంక్షేమ పథకాలలో అవినీతి ,అక్రమాలు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కురుబా వీరేష్, డాక్టర్ రాజానందు, రాజాబాబు, ఎరిగేరి బసవరాజు, దొడ్డన గౌడ్, ఉమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు కిందపడి వృద్ధురాలు దుర్మరణం

విశాలాంధ్ర- పత్తికొండ: ప్రమాదవశాత్తు బస్సు కిందపడి వృద్ధురాలు దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం పత్తికొండలో చోటుచేసుకుంది. పట్టణంలోని కొత్త బస్టాండ్ కు వెళ్లే ప్రధాన రహ దారిలో మన్రో పేట బాలుర పాఠశాల ఎదురుగా ఉన్న బంకు దగ్గర రోడ్డు పక్కనే పుచ్చకాయల మాడకు చెందిన వృద్ధురాలు తిక్కమ్మ టిఫిన్ చేస్తూ, ఉన్నట్టుండి కళ్ళు తిరిగి కింద పడిపోయింది. అదే సమయంలో మంత్రాలయం కు వెళ్లే ఏపీఎస్ ఆర్టీసీ బస్సు వృద్ధురాలు తిక్కమ్మ పై బస్సు టైర్లు వెళ్లడంతో అక్కడికక్కడే తల నుజ్జునుజ్జై దుర్మరణం పాలైంది. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మృతిచెందిన వృద్ధురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ : ఈనెల 8, 9,10 వ తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం లో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 29వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వీరశేఖర్ పులుపునిచ్చారు. శుక్రవారం ఈశ్వర్ రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పనులు లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని, ప్రభుత్వం తక్షణమే వలసలను నివారించి ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచి, రోజుకి కనీస వేతనం 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు సన్నద్ధం అవుతామని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష ,కార్యదర్శులు దస్తగిరి, సురేంద్ర, నాయకులు నరసన్న, రామంజి, ఈరన్న, శిఖామని, బుజ్జులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : గృహ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించడంలో హౌసింగ్ ఏఈ వేణుగోపాల్ విఫలం చెందారని సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇళ్ల మంజూరు కోసం ఎన్ని సార్లు ధరఖాస్తులు చేసుకొన్న ఏఈ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఇష్టం వచ్చినట్లు నడుచుకుంటున్నాడన్నారు. ప్రజలు ఫోన్ చేసి తమ సమస్యలను అడిగితే నేను ఆన్లైన్ లో నమోదు చేసినానని, తర్వాత మీ ఇష్టం అంటూ ప్రజలను తిట్టి పంపి వస్తున్నారన్నారు. నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, సర్దాజ్ పటేల్, వీరేష్, లక్ష్మన్న, నరేష్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి

విశాలాంధ్ర-మద్దికెర: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మద్దికెర గ్రామంలోని బెస్త వీధి లో వైద్యాధికారి డాక్టర్ నగేష్ పరిసరాలను పర్యవేక్షించి స్థానికులకు ఫ్రై డే డ్రై డే పై అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలను సూచించారు.దోమకాటు ప్రమాదకరం అని,పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని తెలిపారు.ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం రాగిమాను కట్ట వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతల కు,పిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేసి అనీమియా ముక్త భారత్ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా,పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి హెల్త్ ప్రొవైడర్ కుమార్ నాయక్ హెల్త్ సూపర్ వైజర్ సూర్య నారాయణ, కృష్ణమ్మ,హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్ రావు,ఎస్తేర్ రాణి,లక్ష్మి దేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

5న మండల కేంద్రాల్లో ధర్నాలు బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆలూరు : పేదలకు ఇల్లు కల్పన కోసం జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షల తో నిర్మాణం చేసే పరిస్థితి కనిపించడం లేదని కనీసం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని శివారు ప్రాంతంలో ఉన్న జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణ పనులను సీపీఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బి.గిడ్డయ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టించి ఇంట్లోకి పంపిస్తామని ఎంతో అట్టహాసంగా హంగు ఆర్భాటాలతో ప్రకటించడం జరిగిందన్నారు. నేటికీ రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీలలో ఎక్కడ కూడా ఆ పరిస్థితి కనిపించడం లేదని తెలిపారు. పేదల ఇంటి నిర్మాణానికి జగనన్న కాలనీలు ఊరికి దూరంగా ఇచ్చారని, ఏదోలా సొంత ఇంటి కల కోసం పేదలు ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నా.. ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు సరిపోక అప్పులు చేసి నిర్మాణపు పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయం లోగా నిర్మాణపు పనులను పూర్తిచేయాలని లేనిపక్షంలో రద్దు చేస్తామని అధికారులు చెప్పడంతో అధిక వడ్డీలకు అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేస్తున్న దుస్థితి వచ్చిందని విమర్శించారు. ప్రస్తుత ధరల పెరుగుదల వలన కనీసం ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇస్తూ ఆ కాలనీల్లో త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

డిసెంబర్ 5న జగనన్న కాలనీలలో ప్రతి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో సంబంధిత అధికారులకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం సీపీఐ పార్టీ చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్, మండల కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి హెూతూరప్ప, చంద్రకాంత్ రెడ్డి, ఏఐటియూసి మండల అధ్యక్షులు శివ, సిపిఐ నాయకులు సిద్ధా, చిన్న, సాయి లు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం వైఫల్యం

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో వైఫల్యం చెందిందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ ఎన్ రసూల్ ,ఎస్ మునెప్పలు అన్నారు.పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సమితి జనరల్ బాడీ సమావేశం జరిగింది.సీపీఐ మండల కార్యదర్శి బి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ఎస్ఎన్ రసూల్ , మునెప్పలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పనిచేస్తున్నామని ప్రగద్భాలు పలుకుతూ కోడుమూరు , వర్కూరు వారికి 15 కిలోమీటర్ల దూరంలో వెంకటగిరి గ్రామంలో కొండలు,గుట్టల మీద ఇళ్ల స్థలాలు ఇవ్వడం సరైనది కాదన్నారు.పేదలు వెంకటగిరి గ్రామానికి చేరుకోవాలంటే,అనేక అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. అంతేకాకుండా ఇల్లు కట్టించుకోవడానికి కావలసిన సిమెంటు,ఇసుక,రాళ్లను తరలించడానికి ఎంతో డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తుందన్నారు. అధికారులు ఇల్లు నిర్మించుకుంటారా..లేదా..లేకపోతే పట్టాలు రద్దు చేయాలా అని పేదలను భయపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వమిచ్చే లక్ష 80 వేలు ఇల్లు నిర్మించుకోవడానికి బేస్ మట్టం స్థాయికి కూడా సరిపోవన్నారు.ప్రభుత్వానికి ఇల్లు లేని నిరుపేదలంటే చులకన భావంతో చూస్తున్నారని, ఇదే స్థలాలలో ప్రభుత్వ అధికారులు, పాలకులు ఎవ్వరైనా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటారా అని ప్రశ్నించారు.జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకోవాలని ఇళ్ల స్థలాలకు రూ.1,80,000 ఏమాత్రం సరిపోవని ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5వ తారీఖున పెద్ద ఎత్తున రెవెన్యూ

కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని వారు తెలియజేశారు.ధర్నాకు ఇళ్ల స్థలాలు మంజూరైన లబ్ధిదారులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు కృష్ణ, సీపీఐ పట్టణ కార్యదర్శి ఏ రాముడు,ఏఐటీయూసీ నాయకులు ఆటోమదు, ఓబులేసు, వాసు,గద్దం నాగరాజు,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు బజారి,ఏడుకొండలు,పెద్ద పులికొండ,సుంకన్న, మహిళా సమాఖ్య నాయకురాలు సులోచనమ్మ,సావిత్రమ్మ, స్వచ్ఛభారత్ మహిళ కార్మికులు దేవమ్మ,మంజుల, సుధారాణి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రుక్మాంగధరరెడ్డి,వెంకటస్వామి, శేఖర్,రైతు సంఘం నాయకులు ప్యాలకుర్తి సుధాకర్,వల్కూరు రైతు సంఘం నాయకులు లక్ష్మన్న,మునిస్వామి, కౌలుట్ల, బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

గర్జన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-మద్దికెర: ఈనెల 5న కర్నూలులోని ఎస్ టి బి సి కళాశాల ప్రాంగణంలో నిర్వహించే రాయలసీమ గర్జనను విజయవంతం చేయాలని జడ్పిటిసి మురళీధర్ రెడ్డి కోరారు.శుక్రవారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని వికేంద్రీకరణ మూడు రాజధానులు పెట్టి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాయలసీమ గర్జనను నిర్వహిసు న్నామని పెద్ద ఎత్తున ప్రజలు మేధావులు పార్టీలకతీతంగా పాల్గొనాలని కోరారు. మాజీ మండల అధ్యక్షులు కె.మల్లికార్జున యాదవ్, మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వర్ రెడ్డి, బురు జుల సహకార సంఘం అధ్యక్షులు సుబ్బయ్య యాదవ్,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

పేదల భూములు లాక్కోవడం మంత్రికి తగునా..!

రైతుల భూములను రైతులకే ఇవ్వాలి

మంత్రి భూ దందాపై సీఎం జోక్యం చేసుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-ఆస్పరి : పరిశ్రమల కోసం ఇటినా ప్లాంటేషన్ కు రైతులు చౌకగా ఇచ్చిన భూములను మంత్రి కుటుంబ సభ్యులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తిరిగి రైతులకే ఆ భూములను ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పరి రైల్వే స్టేషన్ సమీపంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని 15 ఏళ్ల కిందట ఆస్పరి, చిన్నహెూతూరు, పెద్దహెూతూరు, మరకట్ట గ్రామాల రైతుల పొలాలను కారు చౌకగా ఇటీనా ప్లాంటేషన్ వారు సుమారు 453 ఎకరాలు భూ సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. ఆ సమయంలో పరిశ్రమలు నెలకొల్పిన తర్వాత భూములు ఇచ్చిన రైతుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పిస్తామని కొంతమంది రైతులకు హామీ పత్రాలను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. కొనుగోలు చేసిన భూములలో ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తిరిగి ఆ భూములను స్వాధీనం చేసుకుని పంటలు పండించుకుని జీవనం గడిపే వారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న గుమ్మనూరు జయరాం ఎన్నికల ప్రచారం నిర్వహించే సందర్భంలో మోసపోయిన రైతుల

వివరాలు తెలుసుకొని నన్ను తిరిగి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కంపెనీ వారితో మాట్లాడి ఆ భూములను మీకే తిరిగి ఇప్పించే ఏర్పాట్లు చేస్తానని ఆయా గ్రామాల రైతులకు మంత్రి హామీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తీరా ఎన్నికల్లో గెలిచి జగన్ కేబినెట్లో మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సంవత్సరంలోపే పేద రైతుల భూములను తన భార్య, కుటుంబ సభ్యుల పేరిట రైతులకు తెలియకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం మంత్రికి తగునా అని ప్రశ్నించారు. న్యాయం చేస్తానని చెప్పిన మంత్రి రైతులను నట్టేట ముంచారని విమర్శించారు. మంత్రి గుమ్మనూరు జయరాం భూ దందాపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, పట్టణ సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ నాయకులు రంగన్న, రామచంద్ర, ముని, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి యువరాజు పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహులకు బుద్ధి చెబుదాం

విశాలాంధ్ర - కర్నూలు హాస్పటల్ : కర్నూలులో న్యాయరాజధాని ఏర్పాటును అడ్డుకుంటున్న రాయలసీమ ద్రోహులకు బుద్ధిచెప్పాలని కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నూలు నగరంలోని రాయలసీమ విశ్వవిద్యాలయంలో న్యాయ రాజధాని ఏర్పాటు పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ డాక్టర్ సంజీవ్ కుమార్ ,సీనియర్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి , నగర మేయర్ బివై రామయ్య ,విసి ఆనంద్ రావు పాల్గొన్నారు

పంట నమోదు రసీదులు అందజేత

విశాలాంధ్ర-సి.బెళగల్ : మండలంలో ఖరీఫ్ సీజన్లో వేసిన పంటల నమోదుకు రసీదులను వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ రైతులకు అందజేశారు. శుక్రవారం రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సభ్యుల సమావేశానికి ఆయన హాజరై అక్కడ ఉన్న సభ్యులతో చర్చించి రబీ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులు ఏమైనా సమస్యలు ఉన్న ఎడల రైతు భరోసా కేంద్రంలోని ఇన్చార్జీలను కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం రైతులు ఖరీఫ్ సీజన్లో వేసిన పంట నమోదు రసీదులను రైతులకు అందజేశారు. రైతు సోదరులకు 50 శాతం పై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను అలాగే సూక్ష్మ పోషకాలు జింకు, జిప్సం లను రైతులకు అందజేయాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు భరోసాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని గ్రామాలు

విశాలాంధ్ర - చిప్పగిరి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టి నాలుగేళ్లు కావస్తున్నప్పటికీ గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడం ఇదేమి ఖర్మ అని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండల పరిధిలో రామదుర్గం, నగర డోనా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనిపెట్టిన ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిప్పగిరి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏరూరూ మీనాక్షి నాయుడు, మండల టిడిపి కన్వీనర్ వలి , తెలుగుదేశం పార్టీ నాయకులు అర్థగిరి రఘురెడ్డి, మిరపకాయల చంద్ర, రామదుర్గం తిమ్మయ్య, నగర డో నా కిష్టప్ప, సోమశేఖర్ నాయుడు, నరసింహులు పాల్గొన్నారు.

సింహ గర్జనకు తరలిరండి

విశాలాంధ్ర-పత్తికొండ: 5వ తేదీన కర్నూలులో తలపెట్టిన రాయలసీమ సింహ గర్జనకు పార్టీలకతీతంగా మేధావులు, విద్యార్థి, యువజన, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం పత్తికొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి కోసం, కర్నూల్ లో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ తలపెట్టిన సింహగర్జనకు పార్టీలకతీతంగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ నారాయణదాసు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, జిల్లా కార్యదర్శి లలితా రామచంద్ర, వైఎస్ఆర్సిపి నాయకులు బాబు రెడ్డి, పల్లె ప్రతాప్ రెడ్డి, కారం నాగరాజు, మోహన్ కృష్ణ పాల్గొన్నారు.



ఆదోనిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన అంజలి శర్వాణి

మహిళ క్రికెట్ టీ-20 జట్టుకు ఎంపికైన క్రీడాకారిణి

సామాజిక మాధ్యమాల్లో మారుమోగుతున్న ఆదోని అమ్మాయి పేరు

విశాలాంధ్ర- ఆదోని : ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన అంజలి శర్వాణి స్వదేశంలో 9వ తేండి నుండి 20వ తేది వరకు ఇండియా-ఆస్ట్రేలియా మధ్య జరిగే మహిళ టీ-20 జట్టుకు ఎంపికై ఆదోనిని అంతర్జాతీయ స్థాయిలో నిలిపిందని ఆమె తల్లి, తండ్రి, బంధువులతో పాటు ఆదోని పుర ప్రజలు, యువతీ, యువకులు, క్రీడాకారులు సంబరపడిపోతున్నారు. అంజలి తండ్రి కేవీ రమణ పాఠశాల ఉపాధ్యాయుడు కాగా తల్లి అనురాధ గృహిణిగా వున్నారు. చదువుకుంటూనే అంజలి చిన్నప్పటి

నుండి క్రికెట్‌పై ఆసక్తి చూపడంతో, తల్లిదండ్రులు ఎల్లప్పుడు ఆమెకు అండగా వుంటూ వచ్చారు. పట్టణంలోని మిల్టన్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటేష్ అన్న అంజలి మొదటి గురువు. అండర్-23 కెప్టెన్‌గా, ఇండియా-ఏ జట్టులో స్థానం సంపాదించి తన సత్తా చాటి ఎన్నో విజయాలను అందించింది. అంజలి ఇండియా మహిళ జట్టులో స్థానం సంపాదించడంతో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సభ్యులు అభినందించారు. అంజలి తాను అనుకున్న గమ్యానికి చేరుకోవడానికి అహర్నిషలు కష్టపడుతూ అంచెలంచెలుగా ఎదుగుతూ తన సత్తా చాటి ఇండియా మహిళ జట్టులో స్థానం సంపాదించిందని పట్టణ ప్రజలు, ఆదోని క్రికెట్ అసోషియేషన్ సభ్యులు సామాజిక మాధ్యమాల్లో తమ సంతోషాన్ని పంచుకుంటూ గ్రేట్ అంజలి అంటూ శుభాకాంక్షలు తెలుపుతు సంబరాలు జరుపుకుం టున్నారు.